తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం 16 జూలై 2024
పేజీలు : 08
Follow :

# త్యాగాల స్మరణం

# మొహర్రం..!




## మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

### ప్రారంభమైన మొహర్రం వేడుకలు







సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (జనం సాక్షి)
ఇస్లాంలో ప్రజాస్వామ్యం, లౌకికభావాల పట్ల అనాదిగా దృఢ విశ్వాసముంది. ప్రజల్లోని మూఢనమ్మకలను పారద్రోలాలనే ప్రధాన లక్ష్యంగా భావించే ఇస్లామ్, రాక్షసత్వాన్ని రూపు మాపి మానవత్వానికి జీవం పోయాలని సూచిస్తోంది. ఈ క్రమంలో ప్రాణాలకైనా తెగించాలనే ఉన్నతమైన ఆశయానికి తార్కాణంగా నిలిచిందే మొహర్రం. ఈ పండుగ జాతీయ సమైక్యతకు ప్రతీకగా మనుషుల మనసుల్లో చోటు సంపాదించుకుంది. జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి ఊరేగింపు నిర్వహించారు. ప్రతి యేటా సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా మొహర్రం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. 7లో..

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### ఎంపీడీవో జానయ్య



కృష్ణ జూలై 15 (జనం సాక్షి)
కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో సోమవారం సామూహిక భవన (కమిటీ హాల్) ముందు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలు పంపిణీ చేసి, నాటారు. అనంతరం మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని జీవకోటికి ప్రాణవాయువు అందించే 7లో..

## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

### ఓబ్లాపూర్‌కు ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, జూలై 15 (జనంసాక్షి):**
గత ఎన్నో ఏళ్లుగా ఉట్కూరు మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేనందున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సోమవారం ఓబ్లాపూర్ గ్రామానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ నుండి ఉట్కూరు, ఓబ్లాపూర్, పగిడిమర్రి, నారాయణపేటకు మక్తల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నారాయణపేట డిపో మేనేజర్ లక్ష్మీసుధతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి బస్సు సర్వీసును ప్రారంభించారు. 7లో..

## దుర్గంధం వెదజల్లుతున్న మల్లన్న ఆలయ ప్రాంగణం

### బాటసారులకు, వాహనాచోదకులకు తప్పని తిప్పలు



**కోహెడ జూలై 15 (జనంసాక్షి):**
అసలే వర్ష కాలం ఆపై వరద నీరు ఆలయం ముందు దుర్గంధం వేదజల్లుతు భక్తులకు, బాటసారులకు తప్పని తిప్పలు అలాగే వాహచోదకులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే కోహెడ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన దేవాలయం శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం ఉంది. దేవాలయం ముందు నుండి శ్రీ రాములపల్లి, చెంచెల్ చెరువు పల్లి గ్రామాలకు వెళ్ళే బాటసారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. గ్రామాలలో సర్పంచ్,పాలకవర్గం పదవి కాలం గడిచిపోవడంతో పారిశుధ్యంపై ఎవరికీ పట్టింపు లేకుండ పోయింది. 7లో..



## తంగళ్ళపల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య

**కోహెడ జూలై 15 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ల పట్టుదల,కృషితో పేద ప్రజల ఆరోగ్యం, వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధిని ప్రభుత్వం త్వరితగతిన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్క ఒక్కటీగా నెరవేరుస్తూ వస్తుంది. సోమవారం మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ చావడి వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని సంపత్, నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్దిదారులు వెల్డి లక్ష్మి-బాలయ్య, దండి స్వప్న-సంపత్‌లకు సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండిపెల్లి నారాయణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి నాయకులు బందెల బాలకిషన్, పాము శ్రీకాంత్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు చిగిరి కొమురయ్య సీనియర్ నాయకులు నాగరాజు వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, గడ్డం ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు గాడిచర్ల సంపత్ కుమార్, పరివేద లక్ష్మణ్, చెప్యాల శేఖర్, ఎనగంటి రాజశేఖర్,మరాఠీ రామస్వామి,వెల్డి బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ సోదరులను గౌరవిస్తున్న సీఎం, పొన్నం

### వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి, జూలై15 (జనంసాక్షి):**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ సోదరులకు సముచిత స్థానాలు కల్పిస్తూ గౌరవిస్తున్నారని వనపర్తి నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లష్కర్ గూడ లో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి గౌడ కులస్తులకు మంత్రి మరియు ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గౌడ కులస్తులకు గర్వకారణమని అన్నారు. రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు పోవడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని నిలిచి పోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములలో, గుట్టలలో ఈత చెట్లు నాటాలని అధికారులను ఆదేశించడం హర్షించదగ్గ విషయం అన్నారు. జిల్లా గౌడ సంఘం తరఫున సీఎం కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, వారి చలువ వలన మరియు ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి గారి సిఫారసుతో నాకు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నాగర్ కర్నూల్ విద్యార్థుల ప్రతిభ

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 15(జనంసాక్షి):**

హైదరాబాద్‌లో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సెవెంత్ తెలంగాణ స్టేట్ తైక్వాండో పోటీలు క్యోరుగి, పూమ్సే, విభాగాలు, నిర్వహించారు. ఈ పోటీలో హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్గిరి, వరంగల్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాకి చెందిన విద్యార్థులు వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులతో పోటీపడి పుంసే విభాగంలో సబ్ జూనియర్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ, మణికంఠ బ్రోస్ మెడల్ సాధించడం జరిగింది. క్యాడెట్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ, విగ్నేష్ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. పుంసే సబ్ జూనియర్ గర్ల్స్ విభాగంలో కె. రితిక బ్రౌన్స్ మెడల్స్ సాధించడం జరిగింది. క్యాడెట్ గర్ల్స్ విభాగంలో ది, అక్షర బ్రోన్స్ మెడల్ సాధించడం జరిగింది. మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను తెలంగాణ స్టేట్ తైక్వాండో జనరల్ సెక్రెటరీ వహాస్ అలీ ఖాన్ విద్యార్థులకు మెడల్స్ వేసి అభినందించడం జరిగింది. విద్యార్థులు మాస్టర్ రవికుమార్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. మెడల్ సాధించిన విద్యార్థులను నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ టీ. శ్రీను, తైక్వాండో ట్రెజరర్ స్వాతి, వైస్ ప్రెసిడెంట్, డి. రామకృష్ణ పలువురు ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## ✓హసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



- ప్రభుత్వ భూమి వివరాలు కోరిన
- బిజెపి మండల అధ్యక్షుడు

**ఖమ్మం వేంకటేశం, నాయకులు**

**కోహెడ జూలై 15:(జనంసాక్షి ):**

మండల కేంద్రానికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ కార్యాలయాలు,స్కూల్స్ పక్క గ్రామాలకు తరలిపోతున్నాయని కోరుతూ ప్రభుత్వ పనులు సైతం మిగిలి పోయి నిధులు వృధా అవుతున్న స్థితి ఏర్పడిందని బీజేపీ కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. ఇప్పటికే మండల కేంద్రానికి వచ్చిన మాడల్ స్కూల్, కస్తూరిబాపాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డ్ పక్కగ్రామాలకు తరలిపోయాయని, అలాగే ఇప్పుడు ఒపెన్ జిమ్ వస్తే స్థలం దొరకదు అని అన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వస్తే స్థలం దొరకదు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వస్తే స్థలం దొరకదు. అలాగే గ్రామంలో భూమి లేని నిరుపేదలకు నివాసం ఉండేందుకు కనీసం గుంట స్థలం కావాలంటే స్థలం దొరకదు ఇలా చెప్పుకొంటూ పోతే చాలా ఉన్నాయి. కాబట్టి కోహెడ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎంత ప్రభుత్వ భూమి ఉన్నదో రెవెన్యూశాఖ వారు లెక్కతీసి గ్రామ పంచాయతీకి తెలియజేస్తే మరిన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు లేదా ఇతర కార్యాలయాలు తరలిపోకుండా కాపడినవారు అవుతారని తహిసిల్దార్ సురేఖ విన్నవించడం జరిగిందని వెంకటేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గుగ్గిళ్ల శ్రీనివాస్, రామంచ రాంచంద్రరెడ్డి, కొండబత్తిని సతీష్, ముంజ సాగర్ గౌడ్, బండ సుమన్ యాదవ్, తదితరులున్నారు.




## గీతా కార్మికులకు కాంగ్రెస్ అండ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు జూలై 15 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికుల సంక్షేమం ,సురక్షితం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పెబ్బేర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాటమయ్య రక్షణ కవచం పేరిట 32 వేల 600 కిట్లు పంపిణీ చేయడం హర్షనేయమన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం గీతా కార్మికులకు చెప్పిన హామీలను నెరవేర్చకపోగా, పూర్తి ధమనీయ పరిస్థితులు తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వాలు వృత్తిని ప్రోత్సహించే విధంగా నిధులు కేటాయించి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కులవృత్తులను గౌరవించే విధంగానే అందుకు గీతావృత్తే నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు, సురేందర్ గౌడ్, ఎన్ఆర్జి గౌడ్, రాజశేఖర్ గౌడ్ రామన్ గౌడ్, బసవరాజ్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, శ్యాంసుందర్ గౌడ్ రాజ గౌడ్ రామన్ గౌడ్ వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శివ పంచాక్షరి కోటి జప సామూహిక యజ్ఞం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 15 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణంలో చౌకీమఠం, బసవ సేవా సదన్‌లో శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం సామూహిక ఇష్ట లింగా అర్చన మహోత్సవంలో భాగంగా మూడవరోజు సోమవారం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. కాశి పీఠాధిపతి శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి ఆశీర్వాదం కోసం భక్తులు తరలివచ్చారు.మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా జగద్గురువుల సాన్నిధ్యంలో ఉదయము సామూహిక ఇష్ట లింగార్చన, రుద్ర నమక చమకాలతో ఇష్ట లింగ అభిషేకం, జగద్గురువుల పాదపూజ నిర్వహించడం జరిగింది.నాలుగు వేదాలలో ఉన్నటువంటి మంత్రాలన్నింటిలోనూ శివ పంచాక్షరి మంత్రం ఎంతో గొప్పదని ఆ గొప్ప మంత్రాన్ని సదాశివపేటలో కోటి జపయజ్ఞంగా



చేయడం గొప్ప మహాభాగ్యం అని జగద్గురువులు సందేశాన్ని అందజేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ జగద్గురువుల పాద దర్శనము మరియు అన్నప్రసాదము అందజేస్తున్నట్లు వీరశైవ సమాజం చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, సమాజం ప్రధాన కార్యదర్శి పిల్లోడే విశ్వనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం మరియు కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ఖాసీం సాబ్ సవారీ

### తరలివచ్చిన భక్తులు

**నారాయణపేట మండలం (జనంసాక్షి):**

నారాయణపేట మండలం జాజాపూర్‌లో ఆదివారం రాత్రి మొహర్రం సందర్భంగా ఖాసీం సాబ్ సవారీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సవారీ సందర్భంగా భక్తులు తరలివచ్చి మేకలు, గొర్రెలు బలిచ్చి,మాలిజా వితరణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా కుల మతాలకు అతీతంగా కేరింతలు కొడుతు అలాయి ఆడారు. అలాగే మహిళలు ఖాశీం సాబ్ ను కీర్తిస్తూ పాటలు పాడుతూ బొడ్డెమ్మ లు ఆడారు. గురువారం తెల్లవారుజామున పూలతో విశేషంగా అలంకరించిన ఖాషీం సాబ్ సవారీ పిరును సాహెబ్ ఖాళీం మోసి గ్రామవీదుల్లో ఊరేగించి మసీదుకు చేర్చారు. పీరును తిలకించేందుకు భక్తులు తరలి వచ్చారు.

## రైతులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం కాలయాపన

### బిజెపి మండల నాయకుడు నారాయణరెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నాడని మండల బిజెపి నాయకుడు ఎడివెల్లి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.హామీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 15 వేల పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులకు సహితం రైతు బరోసా అందించి మాట నిలుపు కావాలన్నారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ మేరకు 12 వేల రూపాయలు అందించాలని ప్రధాని పంటల భీమా యోజన అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేక పోతే రైతులతో కలిసి బిజెపి ఉద్యమిస్తోందనీ హెచ్చరించారు.



# చెరువులు కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

- గోదావరి నీటితో రిజర్వాయర్ నింపాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**కొమురవెల్లి జూలై 14 (జనం సాక్షి)**

తపాస్ పల్లి రిజర్వాయర్ ను గోదావరి నీటితో నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కార్యకర్తలతో కలిసి పార్టీ ఆఫీస్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గోదావరి నీటితో తపాస్ పల్లి రిజర్వాయర్‌ను నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ పల్లి రిజర్వాయర్‌ను నింపితే మద్దూరు, చేర్యాల, దూల్మిట్ట, కొమురవెల్లి మండలాల రైతులకు సాగు నీటి సౌకర్యం ఉందని తెలిపారు. వేలాది ఎకరాల్లో వరి నార్లు పోసుకున్న రైతులకు వర్షాలు లేక ఆందోళన చెందుతున్నారని రిజర్వాయర్ నీటితో కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకునే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే గోదావరి నీటితో రిజర్వాయర్‌ను నింపి చెరువుల్లోకి నీటిని వదలాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాలుగు మండలాల రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం లేవనెత్తుతామని అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి తాడూరు రవీందర్ అత్తిని శారదా బండ కింద అరుణ్ కుమార్ మండల నాయకులు తేలు ఇస్తారి పుల్లంపల్లి సాయిలు తడకపెల్లి శ్రీనివాస్ బక్కిల్లి బాలకిషన్ దాసరి చక్రపాణి ఆరుట్ల రవీందర్ కానుగుల రాజు సార్ల యాదయ్య నీల భిక్షపతి, నరెడ్ల నరసవ్వ, తాడూరి భరత్, సత్తయ్య, చంద్రారెడ్డి, దయానంద్ నూకల శ్రీనివాస్, దాసరి బాలస్వామి, చేర్ల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిశెట్టి రాజుని అభినందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి



**హుస్నాబాద్, జూలై 15(జనంసాక్షి)**

భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావుకి భారతదేశ అత్యున్నత పురస్కరం భారతరత్న ఇవ్వాలని గత పదేళ్లుగా అనేక ఉద్యమాలు చేస్తూ, 2019లో వంగర నుండి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేసిన కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజుని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజెయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రి గా, ప్రధాన మంత్రిగా ఎన్నో పదవులను అలంకరించి దేశాన్ని అత్యున్నత, అభివృద్ధి దశలో తీసుకెళ్లిన మేధావులు పీవీ అని కేసీఆర్ అన్నారు. 1991లో ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 1996వరకు ఒక మైనార్టీ ప్రభుత్వాన్ని నడిపిన అపరచాణిఖ్యులు పివి అన్నారు. తెలంగాణ మేధావులు శ్రీ పివి నరసింహారావు ఘనతను ప్రపంచ వ్యాప్తంగా చాటేల భారతరత్న అవార్డు ను ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజేయ్ కుమార్ లకు రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముదిరాజులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## ఎమ్మెల్యే శ్రీ హరికి మంత్రి పదవి ఇవ్వాలి

## సరఫ్ నాగరాజు జిల్లా ముదిరాజ్ అధ్యక్షుడు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

పట్టణంలోని భారంభవి శివాలయంలో పూజలు నిర్వహించి జిల్లా ముదిరాజ్ సంఘము అధ్వర్యంలో ముదిరాజ్‌లు బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలని సోమవారం బైక్ ర్యాలీ ప్రారంభించారు. పట్టణంలో పురవీధుల గుండా నినాదాలు చేసుకుంటూ చౌక్ బజార్ మొచ్చి వాడ పాత బస్టాండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు చేరుకొని, అనంతరం జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరఫ్ నాగరాజ్ మాట్లాడుతు ముదిరాజ్ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నారాయణపేట సభలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అన్ని కోరారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ డీల ఉన్నా ముదిరాజ్ లను బీసీ ఏ కు మార్చాలి ముదిరాజ్ కార్పొరేషన్ కు వేయి కోట్లు కేటాంచాలి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనముకు స్థలం కేటాంచి నిధులు మంజూరు చేయాలి అన్నారు.అరవై లక్షల జనాభా ఉన్నా ముదిరాజ్‌లు నుంచి ఉన్నా ఏకైక ఎమ్మెల్యే వాకిట శ్రీ హరికి మంత్రి పదవి ఇవ్వాలి అన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్ డీ ఓ కార్యలయం ఏఓ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెషరీ చేర్మెన్ కాంతు కుమార్ ముదిరాజ్, యువత అధ్యక్షుడు ఆపిరెడ్డి పల్లి రాము



ముదిరాజ్, నాయకులు కొనంగేరి హన్మంతు, గోవింద్, గేరి లక్ష్మి కాంత్, ఓం ప్రకాష్ బస్స పురం వెంకట్ రాములు, కాకర్ల బిమ్మయ్య సాయిలు, వార్డు అధ్యక్షులు కొనంగేరి జనార్దన్, పోషల్ రాజేష్, శ్రీ బోకుల రాజు, సాయిలు వినోద్ కుమార్, సునీల్ కుమార్ చక్రధార్, వత్తు గుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ప్రజా సమస్యలపై పోరాటాన్ని అపలేవు

## బీజేవైఎం మక్తల్ శాఖ

**మక్తల్ జూలై 15 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు పిలుపుమేరకు హైదరాబాదు గాంధీనగర్ లో నిరుద్యోగుల శాంతియుత ధర్నాకు బయలుదేరుతున్న బిజెపి బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీజేవైఎం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రూప్ 2 డీఎస్సీ పరీక్షలు వెనుక వెనుక నిర్వహించడం ద్వారా నిరుద్యోగులు



చాలా నష్టపోతున్నారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ గాంధీనగర్ లో నిరుద్యోగులు శాంతియుతంగా చేస్తున్న ధర్నాను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా వెళ్లే నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేస్తుంది గత ప్రభుత్వాలు విద్యార్థులపై అక్రమ కేసులు లాఠీ చార్జీలు చేసిన ప్రభుత్వాలు కనుమరుగైపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ భవిష్యత్తులో కనుమరుగు కావాల్సిందేనని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను జాబ్ క్యాలెండర్ ను రెండు లక్షల ఉద్యోగాలను మెగా డీఎస్సీ ని వెంటనే ప్రకటించాలని బీజేవైఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీకే.నర్సింహా, పూల శ్రీను, కుర్వ లింగం, రాజా గౌడ్, బ్యాటరి రాజు, టప్ప శ్రీను, కావాలి రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రాథమిక స్థాయిలోనే విద్యను అందిపుచ్చుకోవాలి

- విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ
- ప్రధానోపాధ్యాయురాలు లీలావతి

**కంది జూలై 15 (జనం సాక్షి)**

విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే చదువుపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు లీలావతి సూచించారు. మండల కేంద్రమైన కంది లక్ష్మీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ఖరోర్దీన్ 1, 2వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లీలావతి మాట్లాడుతూ విద్యార్థులు ఒకటి రెండు తరగతులు చదువుతున్నప్పుడే విద్యపై పట్టు సాధిస్తేనేపై చదువులకు సులభంగా వెళ్లే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు ఖరోర్దీన్ విద్యార్థులకు సొంతంగా నోట్ బుక్స్ అందించడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లీలావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

## బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు రాము

**వనపర్తి, జూలై15 (జనం సాక్షి):**

డీఎస్సీ వాయిదా వేయాలని కోరుతూ నిరుద్యోగులు చేపట్టనున్న సచివాలయం ముట్టడి ఆందోళనల్లో పాల్గొనకుండా ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ వనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులు చేపట్టే సెక్రటేరియట్ ముట్టడికి బీజేపీ మద్దతునిస్తూ అందులో పాల్గొంటుందని తెలిసి ఆదివారం తమను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అక్రమం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాట తప్పిందన్నారు. అధికారంలోకి వచ్చి కావస్తున్నా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, అలవి కాని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశారని అన్నారు. తనతో పాటు బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ సీతారాములు, సూగురు రాములు, రాయన్న సాగర్, జ్ఞానేశ్వర్, గోవిందు, అరవింద్, శివలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారని బచ్చు రాము తెలిపారు



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**హుస్నాబాద్, జూలై 15(జనంసాక్షి)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నల్లారాళ్లవాడలో సావుల అనసూర్య (80) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. మృతురాలు కుటుంబానికి ఆదివారం నల్లారాళ్లవాడ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రూ. 13 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మక్తల్ జూలై 15 (జనంసాక్షి)**

సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించాలని బిజెపి నాయకులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి



అన్నారు. మద్వార్ ప్రాథమిక పాఠశాల వద్ద గల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ వెంకట రాములు రామాంజనేయులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి మొక్కలను నాటి నీళ్లు పోశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు బుడబోయి బాలు, మాజీ స్కూల్ చైర్మన్ గుడిసె తిమ్మయ్య, రాము పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఫిర్యాదు

**పెబ్బేరు జూలై 15 (జనం సాక్షి)**

పెబ్బేరు మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాల అవినీతిపై రెండో వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణిలో ఆమె ఫిర్యాదు చేశారు. తెలంగాణ మహిళా సంఘం, ప్రతిభ సంఘాలకు చెందిన గ్రూపులకు 5 లక్షల రుణానికి గాను లక్ష రూపాయలు ఇచ్చి నాలుగు లక్షలు వ్యక్తిగత ఖాతాలో జమ చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా సంఘాల వారు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ వారి ఖాతాలను బ్యాంకు అధికారులు హోల్డ్ లో ఉంచారని, ఇదేమిటని ప్రశ్నిస్తే ఆరు లక్షల బకాయి ఉందని చెప్పారు .తమకు నెలసరి ప్రభుత్వం అందించే పెన్షన్ తీసుకోవడానికి బ్యాంక్ అధికారులు నిరాకరించారని ఆమె తెలిపారు. అసలే పేద బతుకులు చెత్త సేకరణ తో జీవనాన్ని సాగిస్తున్న మహిళా సంఘాల గ్రూపులకు తీరని అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. శ్రీరంగాపూర్ పెబ్బేరు మండలాలలో 20 ఏళ్లుగా గ్రూప్ సంఘాలలో పదవులు అనుభవిస్తూ వారికి అనుకూలంగా ఉన్న బుక్ కీపర్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదులో ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు.

## సిఐటియు విజయభేరి

**కోహీర్ జులై 15 (జనం సాక్షి)**



కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ శివారులోని ఫిరామల్ పార్మ రసాయన కర్మాగారంలో సోమవారం నిర్వహించిన కార్మి క సంఘం ఎన్నికల్లో సీఐటీయు విజ యం సాధించింది. సీఐటీయు అభ్యర్థి రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తమ సమీప హెచ్ ఎమ్ ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి పై 15 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 137 ఓట్లలో చుక్క రాములు 68 ఓట్లు రాగ శ్రీనివాస్ రెడ్డి 53 ఓట్లు పోలైయ్యాయి. ఐఎన్ టియుసి అభ్యర్థి హుగెల్లి రాములు కు కేవలం 16 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇచ్చిన హామీలు నెరవేర్చి కార్మిక శ్రేయస్సుకై పాటు పడతామని విజేత చుక్క రాములు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**మాగనూరు జూలై 15 (జనం సాక్షి):**

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మాగనూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివరాం రెడ్డి అన్నారు. మండలంలోని



పెగడ బండ గ్రామంలో ఇప్పటి వరకు రేషన్ షాపు లేదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషిమెరకు రేషన్ షాపు మంజూరు అయిందని అన్నారు. షాపును సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ.. మాగనూరు మండలంలోని పెగడబండ గ్రామ ప్రజలు చౌక ధర దుకాణం లేక ఎన్నో సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ అన్నారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యేగా శ్రీహరి పెగడబండ గ్రామ ప్రజల బాధలను తీర్చడానికి చౌక ధర దుకాణం మంజూరు చేయించరన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు బుచ్చయ్య శెట్టి సురేష్ శ్రీధర్ రెడ్డి డీలర్ లింగారెడ్డి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా

### డిమాండ్ పరిష్కరించకపోతే 19న కమిషనరేట్ ముట్టడి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ నుండి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ర్యాలిగా నియోజక వర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి క్యాంపు కార్యాలయం కు చేరుకోన్నారు. ఎమ్మెల్యే లేక పోవడంతో వారి పిఏ మాధవరెడ్డికి వివిధ డిమాండ్లతో కూడినా వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ నాయకులు రాధ,సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే టీచర్ కు రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు,హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా 2 లక్షలు,హేల్పర్స్ కు లక్ష, ఆయనకు, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింద నీ గుర్తు చేసారు.అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్న అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10నీ తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షణ్యంగా జులై1నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు.అంగన్వాడీలు గత 49 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారని వారిని ఉట్టి చేతులతో ఇంటికి పంపే కుట్రలు పన్నుతున్నారని ఇది సబబు కాదని వారు తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగాలను పర్మినెంటు చేయాలని కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు.24 రోజుల సమ్మె కాలపు వేతనం అందజేయాలన్నారు.లేనిచో ఈనెల 19న శిశు సంక్షేమ కమిషనరేట్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలంగాణ రైతు



సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మట్లాడారు అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని జూలై 6 నుంచి దీక్షలు చేస్తున్నా. ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరైంది కాదన్నారు .అంగన్వాడీల పోరాటానికి తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి,నాయకులు పవన్ ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, అనిత, నాగజ్యోతి, వసంత బాయి,రాణి శారద, అనిత, నారాయణమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆర్.గిరిధర్

**వనపర్తి బ్యూరో జులై 15 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి మొదటగా ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణిలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారిని ఆఫీసుకు పిలిపించి మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి



వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 05 ఫిర్యాదులు రావడం జరిగినది. 04 భూ ఫిర్యాదులు. 01 సాధారణ ఫిర్యాదు అందినట్లు తెలిపారు.


### జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా కు చెందిన గిరిధర్, 2017 ఐపీఎస్ బ్యాచ్ గతంలో ఎస్పీ , డీఎస్పీ గురజాల, డీఎస్పీ భైంసా, ఏసిపి సుల్తాన్ బజార్, ఏసిపి గజ్వేల్, ఓఎస్డీ, మహబూబాబాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్‌బివిఆర్ ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ,డీసీపీ, ఎస్ ఓ టి రాచకొండ, ఈస్ట్ జోన్ డీసీపీ గా బాధ్యతలు నిర్వర్థించారు. తేదీ 10.07.2024 నాడు వెలువడిన రాష్ట్ర ప్రభుత్వ ఐపీఎస్ బదిలీ ఉత్తర్వుల మేరకు గిరిధర్ వనపర్తి ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీసింగ్ ఉంటుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా సోగారు పోలీస్ అధికారులను ఆదేశించారు.

## కోటి పార్థివ లింగాల మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దౌల్తాబాద్ జూలై 15(జనం సాక్షి )**

దౌల్తాబాద్ మండల పరిధిలో దొమ్మాట, గాజులపల్లి మధ్యలో దక్షిణ కాశి కైలాస ఈశ్వర ఆలయంలో శ్రీ మహాకాళేశ్వర ఆలయ ప్రాంగణం కోటి పార్థివలింగ ప్రతిష్టాపన మహా యజ్ఞం పూజా కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.కోటి పార్థివ లింగాల మహా



యజ్ఞ ప్రతిష్టాపన అరుణాలేశ్వర వేదపండిలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శ్రీశ్రీశ్రీ కొడకండ్ల శ్రీరామ్ శర్మ గురూజీ, అరుణాచల వేద పండితులు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారులాలు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథ రెడ్డి ,పడాల మల్లేశం,భూపతిరావు, సంపత్ రెడ్డి, దొమ్మట గ్రామ అధ్యక్షుడు స్వామి,గాజులపల్లి గ్రామ అధ్యక్షుడు కనక రెడ్డి, దొమ్మాట తాజా మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మహేష్, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన శ్రీకాంత్

**చేర్యాల జూలై 16 (జనంసాక్షి) :**

తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అన్వేష్ రెడ్డిని కాంగ్రెస్ యూత్ మండల నాయకుడు సూర్ణ శ్రీకాంత్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ అశోక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందినవారు దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో పెన్షన్, భూ సమస్యలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సింగ్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సగర్‌ను ముందస్తుగా రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని, మెగా డీఎస్సీని నిర్వహించాలని నిరుద్యోగులు సోమవారం సెక్రటేరియట్ ముట్టడి కి పిలుపునివ్వడంతో మహబూబ్ నగర్‌లో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ ను ముందస్తుగా సోమవారం ఉదయమే రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం చేతిలో ఉందని పోలీసులతో ఉద్యమాలను ఆపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూటల ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఉద్యమకారులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి తప్ప, నిరుద్యోగు దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం



సైతం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు చెప్పిన మాటలకు ఇప్పుడు అవలంబిస్తున్న తీరుకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ జేఏసీ నాయకులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్‌కు పిప్పులు తప్పవని ఆయన హెచ్చరించారు.

# బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ప్రయాణికులను పరామర్శించిన ఆర్టీసీ ఏజీఎం



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

హైదరాబాద్-బెంగళూరు 44 జాతీయ రహదారిలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని బురెడ్డిపల్లి వద్ద ఆదివారం అర్ధరాత్రి (సోమవారం తెల్లవారుజామున ఒంటిగంట తర్వాత) జరిగిన బస్సు ప్రమాదంలో గాయాల పాలై ప్రయాణికులను చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పొందుతున్న ప్రయాణికులను సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ మీడియా ఇన్చార్జ్ కే. సతీష్ కుమార్, ఆర్టీసీ ఏజీఎం రాములు పరామర్శించారు. అనంతరం చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. 15 మంది ప్రమాదంలో గాయాలు కాగా అందులో 12 మందికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించడం జరిగిందని, మిగతా ముగ్గురికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. చికిత్స పొందుతున్న వారిలో మోహన్ అనే ప్రయాణికుడితో పాటు మరో ప్రయాణికుడికి తలకి గాయాలు కాగా, బస్సు డ్రైవర్ సంజీవరాయుడు కు కాలు విరిగినట్లు వైద్యులు పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన అధికారులు

**మానవపాడు,జూలై 15 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు సోమవారం ఉపాధి హామీ పథకం ద్వారా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ఈ పోలీస్ స్టేషన్ నందు అన్ని రకాలైనటువంటి పండ్ల మొక్కలు నీడనిచ్చే మొక్కలు, పూల



చెట్లు నాటుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయ శంకర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి దర్శెల్లి, పోలీస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటేష్, మొయినుద్దీన్ ఉపాధి కూలీలు, వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 50 నాటు కోడిపుంజులు మృతి

**లింగాల జూలై ,15(జనం సాక్షి)**



నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలో కోమటికుంట గ్రామంలో నాటుకోడు పుంజుల ఫారంపై వీధి కుక్కలు దాడి చేశాయి. వివరాల్లోకి వెళితే ఉదయం 11 గంటల సమయంలో గడ్డి పోగుల కాసిం రాములు అనే రైతు పొలంలో నాటు కోళ్ల పెంపకం చేస్తున్న విషయం తెలిసిందే. రైతు ఉదయం కోడిపుంజులకు దాన వేసి ఇంటికి వచ్చాడు తిరిగి తన కోళ్లఫామ్ వద్దకు చేరుకోగా నాటు కోడిపుంజులపై వీధి కుక్కలు దాడి చేసి తింటుండగా వాటిని తరిమి కొట్టాడు కుక్కల దాడిలో సుమారుగా 50 నాటు కోడి పుంజులు మృతి చెందాయి వీటి విలువ సుమారుగా 40,000 నుండి 50.000 వేల వరకు ఉంటుందని గతంలో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని రైతు ఆవేదపడ్డాడు. అదేవిధంగా కోమటికుంట గ్రామంలో వీధి వీధికి అధిక సంఖ్యలో వీధి కుక్కలు సంచారం చేస్తూ గ్రామ ప్రజలపై ,పశువులపై, గేదెలపై ,మేకలపై ,ప్రతినిత్యం దాడి చేస్తూనే ఉన్నాయి ,సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వారు పెడచావన పెడుతున్నారు గత నెల జూన్ 14 తేదీ రోజున కోమటికుంట గ్రామానికి చెందిన గడ్డి పోగుల శ్రీను గాలి అన్న అనే రైతు పొలంలో మేకల మందపై దాడి చేసిన విషయం అందరికీ తెలిసినదే నెల తిరగకముందు మళ్లీ కోళ్ల ఫారంపై దాడి చేశాయి. అదేవిధంగా వల్లభాపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం వీధి కుక్క దాడిలో ఆరు గొర్రెలు చనిపోయాయి. గతంలో ఎన్నో మూగజీవాలను చంపుతున్న వీధి కుక్కలను గ్రామం నుండి పట్టుకొని అడవిలో వదిలిపెట్టాలని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్ కర్ణ మరియు గ్రామ కార్యదర్శి సైదుబాబును, గ్రామస్తులు యువకులు కోరడం జరిగింది వారం రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు.

# అరెస్టులతో నిరుద్యోగ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు



తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసంద్రం రామలింగం

**మఖ్తల్ జూలై 15 (జనంసాక్షి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేసి విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపాలని రామలింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు సొంతంగా ఒక్క నోటిఫికేషన్ వేయలేదు అని గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ మళ్లీ కొన్ని పోస్టులు కలిపి కొత్త నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. డీయస్ సి గ్రూప్స్ వాయిదా వేయాలని అన్నారు. హైదరాబాద్ లో సోమవారం సెక్రటరీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులు ధర్నాలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంకు పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదని రామలింగం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు ఇప్పటి వరకు మంత్రి లేకపోవడంలో మీ అంతర్యం ఏమిటి అని నిరుద్యోగులతో పెట్టుకుంటే మాడి మసైపోతారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో నిరుద్యోగులు సాగర్, బాల్ రెడ్డి, నరసింహ, మహేందర్, శ్రీను ఉన్నారు

# ముందస్తు అరెస్టులు చేయడం సరికాదు

**బీజేవైఎం మండల నాయకుడు మహేష్ యాదవ్**

**వీపనగండ్ల 15 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో బీజేవైఎం కార్యకర్తలను పోలీసులు చలో సచివాలయం కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేశారు. బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో సచివాలయం ముట్టడికి బయలుదేరిన బీజేవైఎం నాయకులు కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మహేష్ యాదవ్ మాట్లాడుతూ..నిరుద్యోగ సమస్యల పైన ప్రభుత్వానికి తెలియజేయడానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సచివాలయం ఇక్కడికి బయలుదేరిన మమ్మల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయించడం



సరికాదని అరెస్టు చేసినంత మాత్రాన నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరని ఈ సందర్భంగా అన్నారు. డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగుల కోరిక మేరకు డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులను, బీజేవైఎం నాయకులను మరియు కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

# ప్రమాద భరితంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**వీపనగండ్ల జులై 15 (జనం సాక్షి)**

గత కొన్ని రోజులుగా వరుసగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో మరియు ఇంకా ఐదు రోజులు వర్షం ఉన్నందున పాత ఇండ్లలో మరియు మట్టి మిద్దెలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి మున్సిపల్ చైర్మన్ మేకల నాగరాజ్ మరియు 11వ వార్డు ఇంచార్జ్ బిజ్జ రమేష్ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రమాద భరితంగా ఇల్లు అనిపిస్తున్నట్లు అనుకుంటే వెంటనే మున్సిపల్ కార్యాలయంలో చెప్పాలని తెలిపారు. ప్రమాద భరితంగా ఉన్న ఇండ్ల ప్రజలు వార్డులో ఉండే ఎస్సీ కమిటీ వాస కేంద్రంగా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ , మోజర్ల గోపాల్ ,బోరెల్లి మహేష్, బోయ లచ్చి నాయుడు, బోయ రమేష్ నాయుడు, దొడ్డి కృష్ణ, ఎం శివ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చదనంలో పర్యావరణం

**తూప్రాన్ జూలై 15(జనంసాక్షి):**
ఆకుపచ్చదనంలో పర్యావరణాన్ని సూచిస్తుందని ఏ వన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి తెలిపారు ఏమని పబ్లిక్ స్కూల్లో ఆకుపచ్చ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఆకుపచ్చదనం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ వారికి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు హృదయ చక్రాన్ని సూచిస్తుందని ఆకుపచ్చ తేజ చక్రం




విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటినుండి మొక్కలను పెంచడం నేర్చుకోవాలని ప్రతి విద్యార్థి ఒక మొక్కను ప్రతి సంవత్సరం నాటాలని వాటికి నీరు పోయడం సంరక్షించడం చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలని ఉద్దేశంతో తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అదే చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్, జూలై 15 (జనంసాక్షి)**
హుస్నాబాద్ పట్టణానికి చెందిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబుని బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ నియామకం పత్రాన్ని అందజేశారు. తక్షణమే వీరి నియామకం అమలులోకి వస్తుందని తెలిపారు. పార్టీ కోసం ఎస్సీల సమస్యలకు ఉధృతంగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ నాకు రాష్ట్ర ఎస్సీ మోర్చాలో బాధ్యత కల్పించినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్‌కి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌కి, సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డికి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బొయినిపల్లి ప్రవీణ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కోండేటి శ్రీధర్‌ని శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో ఎస్సీల అభ్యున్నతికి, సమస్యల పట్ల పోరాడతానని, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు డీ

**కౌడిపల్లి జూలై 15 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ రైలాపూర్ గేట్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నా సంఘటన చోటుచేస్తుంది. ఈ సంఘటనలో కౌడిపల్లి





గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి, నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రభాకర్, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో వీరిద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. వీరిద్దరు క్షతగాత్రులను నర్సాపూర్లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు.

## ప్రతి ఉద్యోగి బదిలీ సహజమని ఎక్కడ వెళ్లిన అంకితభావంతో విధులు నిర్వహించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని ఎక్కడికి వెళ్ళినా విధినిర్వహణలో అంకిత భావం ప్రదర్శించాలని ఆర్డీవో మధుమోహన్ అన్నారు. సోమవారం జిల్లా కోశాధికారి యాదగిరి బదిలీ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో నూతనంగా వచ్చిన కోశాధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరగగా ఆర్డీవో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



వీడ్కోలు పలుకుతూ పలువురు యాదగిరికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తాను డీటీవోగా పని చేసిన సందర్భంలో తనకు సహకరించిన సిబ్బందికి, ఉద్యోగస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రషీద్ బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి, అబ్దుల్ ఖలీల్, జె. రాజకుమార్,విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సంతోష్ కుమార్, మండల నాయకులు జయతీర్థ, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోని డెలివరీలు సురక్షితం

### గర్భిణీలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రిజ్వానా తన్వీర్

**మానవపాడు, జూలై 15 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవ-పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రిజ్వానా తన్వీర్ మానవపాడు, అమరవాయి గ్రామాల నుండి 31 మంది గర్భిణీ స్త్రీలకు సోమవారం ఆరోగ్య పరిక్షలు నిర్వహించడం జరిగినది. వీరందరికీ రక్త పరీక్షల కొరకు బ్లడ్ శాంపిల్ సేకరించి అన్ని రకములైన పరీక్షల కొరకు టీ హబ్ వాహనం ద్వారా గద్వాల్ కు పంపించడం జరిగిందని వైద్యులు తెలిపారు. డాక్టర్ రిజ్వాన తన్వీర్ గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య



సలహాలు ఇవ్వడం జరిగింది. న్యూట్రిషన్ గురించి రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఐరన్ మాత్రలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. గవర్నమెంట్ హాస్పటల్ లోని డెలివరీస్ కావాలని స్టాప్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెలెన్, ఆరోగ్య పర్యవేక్షకులు చంద్రన్న, సంధ్యారాణి, ఫార్మసిస్టు తిరుమలరావు, ఏఎన్ఎంలు జయమ్మ, మాభి, దేవమ్మ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సోనీ, తదితరులు పాల్గొన్నారు.



## స్పందించిన అధికారులు సిమెంట్ పలకల తొలగింపు

**తూప్రాన్ జూలై 15(జనంసాక్షి)**
మండలంలోని యావాపూర్ గ్రామంలోని సూరమ్మ కుంట కబ్జా చేసారని గ్రామస్తుల నిరసనల మధ్య ఇరిగేషన్ అధికారులు స్పందించారు. గ్రామంలోని సూరమ్మ కుంట కట్టను ధ్వంసం చేసి కుంట స్థలంను కబ్జా సిమెంట్ పలకలతో కూడను ఏర్పాటు చేసిన ఘటనలో ఇరిగేషన్ అధికారులు వారి మామూళ్లు వారు తీసుకుని ఇన్నిరోజులు చూసి చూడనట్టు వదిలేసి గ్రామస్తుల ఆందోళనతో ఎట్టకేలకు కుంట కట్ట స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రికాస్ట్ గోడను సోమవారం ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్,ఏఈ అనురాధలు సిబ్బందితో కలిసి ప్రికాస్ట్ గోడను తొలగింప చేశారు. ప్రభుత్వ కుంట భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు కుంటల స్థలాలను కబ్జాలను ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు.



## ఆర్టీసీ బస్‌కు తప్పిన ప్రమాదం

**పుల్కల్ జులై 15 (జనంసాక్షి)**
పుల్కల్ మండలం ముద్దాయి పేట గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా ఆర్టీసీ బస్సు బురదలో కూరుకుపోయింది. ఉదయం సంగారెడ్డి నుండి పోచారం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు రోడ్డుపై బురద కారణంగా ఒకసారిగా రోడ్డు పక్కకు ఒరిగిపోయింది.డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న గ్రామస్తులు, ట్రాక్టర్ సహాయంతో బస్సును బయటకు తీసేందుకు ప్రయత్నించగా బస్సు రాలేదు. దింతో ప్రయాణికులు నిరాశతో కాలినడకన ఆయా గ్రామాలకు చేరుకున్నారు.గుంతల మయంగా మారిన రోడ్డుపై వెళ్లాలంటే,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చిన్నపాటి వర్షానికి బురద మయంగా మారడంతో ప్రయాణించాలంటే భయపడాల్సి వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి, రోడ్డును బాగు చేయాలని లేకుంటే మండల కేంద్రంలో ధర్నాకు సైతం వెనుకాడబోమని ప్రభుత్వాన్ని స్థానికులు డిమాండ్ చేశారు.



## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**కంగ్టి జులై 15 (జనం సాక్షి)**
కంగ్టి మండలంలోని తడకల్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో చదివిన రాథోడ్ దుర్గా దాస్ 9.7 జిపిఎ, రాథోడ్ తుకారం 10 జిపిఎ సాధించి ఇద్దరు బాసర త్రిబుల్ ఐటీకి అర్హత సాధించారు, ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎన్. రామప్ప విద్యార్థులను శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. హాస్టల్ వెల్ఫేర్ రాములు మాట్లాడుతూ తన వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కొరకు నిత్యం శ్రమిస్తానని అవసరమైతే ఎలాంటి సహాయ సహకారాలు చేయడానికి అయినా సిద్ధం అని తెలియజేశారు.

# త్యాగాల స్మరణం..మొహర్రం..!

ముఖ్యంగా జిల్లాలోని జహీరాబాద్, కోహీర్, మునిపల్లి, జోగిపేట్, నారాయణఖేడ్, న్యాల్కల్, రాయి కోడ్, సదాశివపేట, సంగారెడ్డి, వట్పల్లి ప్రాంతాలలో కులమతాలకు అతీతంగా ప్రజలు పిర్లకు పూజలు నిర్వహించి తమ భక్తి ప్రపత్తులను చాటుకుంటారు. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

### ఇస్లామిక్ క్యాలెండర్ లో మొహర్రం మొదటి మాసం

నాలుగు పవిత్ర మాసాల్లో ఇదొకటి. నెలవంక కనిపించడంతో మొహర్రం కార్యక్ర మాలు ఘనంగా ప్రారంభమవుతాయి. మహ మ్మద్ ప్రవక్త మనవళ్లయిన హజరత్ ఇమామ్ హసన్, హుసేన్లు పవిత్ర యుద్ధంలో అమరు లయ్యారు. వీరి త్యాగాలను స్మరిస్తూ పీర్ల పండుగను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ప్రధానమైన పిర్లకు వివిధ రకాల పుష్పమాలలతో సర్వాంగ సుందరంగా ముస్తా బు చేస్తారు. మల్లెపూలతోపాటు అత్తరు, గంధం వంటి ద్రవ్యాలతో మకాన్ పరిమళాలు వెదజల్లేల అలంకరిస్తారు.

### ఆకట్టుకునే విద్యుత్ దీపాలంకరణ

కళ్లు జిగేలుమనే వివిధ రక రకాల విద్యుత్ దీపాలను ఊరు ఊరంతా ఏర్పాటు చేస్తారు. పీర్ల మకాన్లను వివిధ రకాల అలంకారాలతో శోభాయమానం గా తీర్చిదిద్దుతారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే బంధువులు, స్నేహితులు, పిల్లలతో ఇళ్లన్నీ కళకళలాడుతుంటాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులతో ఊరంతా నిండిపోతుంది. ఎటుచూసినా బత్తిరాసాలు, మిఠాయి, బూందీ, వంటి తినుబండారాల వెలుస్తాయి. పిల్లలకు సంబంధించిన బొమ్మలు, వివిధ రకాల ఆట వస్తువులు, రంగుల రాట్నాలు వంటివి ఎన్నో ఆకర్శిస్తాయి. ప్రతిరోజు నిర్వ హించే ఎన్నో విచిత్ర వేషధారణలు జనాన్ని విశే షంగా ఆకట్టుకుంటాయి.

### అగ్నిగుండాల ఏర్పాటు

మొహర్రం కార్యక్రమాలలో ఐదవ రోజు మకాన్ల ఎదుట అగ్నిగుండాలు ఏర్పాటు చేస్తారు. చింత నిప్పులు కణకణమంటుంటాయి. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే పదేళ్లలోపు పిల్లలకు (తాయత్తులు) కడతారు. ఇందు వల్ల దీర్ఘకాలిక రోగాలు నయమై సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని భక్తుల నమ్మకం.

### బాసికం ఊరేగింపు

మొహర్రం కార్యక్రమాలలో తొమ్మిదవ రోజుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆరోజు ఉదయం నుంచి మొక్కుబడులు ఉన్నవారు పీరు మకాన్ కు వచ్చి లంగర్లు సమర్పిస్తారు. తమ కోర్కెలు తీర్చాలని పీరును ప్రార్థిస్తారు. సంతానం పొందిన వారు మొక్కుబడులు చెల్లించు కుంటారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కళాకారులు, డప్పు వాయిద్య కారులు పాల్గొని తమ ప్రజ్ఞ పాటవాలతో ఆకట్టు కుంటారు.

### త్యాగనిరతి

ఇస్లాంలో న్యాయం, ధర్మం, సత్యం, త్యాగానికి ప్రాధాన్యత అధికం. ముస్లింలు దుదినాలు పాటించే మొహర్రం నెల ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీకగా నిలుస్తుంది. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రంను ముస్లింలు వేడుకగా కాకుండా, సంతాప దినాలుగా, ప్రాణత్యా గాలు చేసిన ప్రవర్తలను స్మరించుకుంటూ ప్రాపంచిక సుఖ సంతోషాలకు దూరంగా గడపటం మహనీయుల పట్ల వారికి ఉన్న భక్తిభావాలకు నిదర్శనం. దారిపొడుగున అసైదులై మాటలు పాటలతో ఆయా ప్రాంతాలు దద్దరిల్లిపోతాయి.

# ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

అనంతరం కండక్టర్ కు టికెట్ డబ్బులు చెల్లించి మొదటి టికెట్ ను ఎమ్మెల్యే కొనుగోలు చేసి బస్సులో కొంత దూరం ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల విన్నపం మేరకు మక్తల్ నుండి ఊట్కూరు మీదుగా ఓబులాపూర్, పగిడిమర్రి, నారాయణపేట వరకు ప్రతిరోజు రెండు వేళల్లో బస్సు సర్వీస్ నడుస్తుందని ప్రతి గ్రామానికి బస్సు సదుపాయం కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. బస్సు సదుపాయంతో ఆ ప్రాంతంలోని ఆయా గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.

### రాయికోడ్ వరకు మరో బస్సు

నర్వ మండలం నాగిరెడ్డి పల్లి వద్ద వనపర్తి డిపోకు చెందిన బస్సు ఆత్మకూరు నుండి అమరచింత, నాగల్ కద్మూర్ నర్వ, పాతర్ చేడ్ మీదుగా రాయికోడ్ వరకు మరో బస్సు సర్వీసును సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచ్ కే. సూర్య ప్రకాష్ రెడ్డి, ఊట్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి, నర్వ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి చిన్నయ్య సాగర్, ఓబులాపూర్ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సందపురం రవికుమార్, సత్య రెడ్డి, ఎల్లప్ప, బీమప్ప, ఎల్లప్ప, విష్ణుమూర్తి గౌడ్, బసవరాజ్ గౌడ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, బి.గణేష్ కుమార్, నూరొద్దీన్, గోవర్ధన్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను పరామర్శించిన సంఘం నాయకులు

**చేర్యాల జూలై 15 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 10,12 వ వార్డులలో గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్మికులు గుస్స యాదగిరి, భూమిగారి మల్లేశం విధులు నిర్వహిస్తుండగా గడ్డి మందు స్ప్రే చేస్తుండగా సొమ్మసిల్లిన భూమిగారి మల్లేశంను, కాలుకు విషపు పురుగు కాటు వేసిన యాదగిరిని సోమవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండపై ఎంత ప్రేమను చూపిస్తారో మహబూబ్ నగర్‌పై అంతే ప్రేమను పంచుతారు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ పైన ఎంతటి ప్రేమను చూపిస్తారో ఇకముందు మహబూబ్ నగర్ పైన అంతే ప్రేమను చూపుతారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్చర్లలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన రోడ్లు, భవనాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భాగస్వామి అవుతున్నారని, ఏది అడిగినా కాదనకుండా వెంటనే మంజూరు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు అన్ని వేళలా సహకారం అందిస్తున్నారని ఆయన భాషాభావం వ్యక్తం చేశారు . మహబూబ్ నగర్ జిల్లాకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వచ్చిందని గానే వెంటనే 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్



సెంటర్ ను మంజూరు చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కే దక్కుతుందన్నారు. మహబూబ్ నగర్ కు అధిక శాతం జాతీయ, అంతర్ రాష్ట్ర రహదారులు ఉన్నాయని, కన్యాకుమారి హైవేను 12 వరుసలకు, శ్రీశైలం 6 వరుసలకు, రాయచూర్ హైవేను కూడా అభివృద్ధి చేయాలని కోరారు. మంత్రి గ్రీన్ వేస్, గ్రీన్ హైవేస్‌గా చేయడానికి కృషి చేస్తున్నారని, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించి మహబూబ్ నగర్ జిల్లాలోని రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని, అన్ని రంగాల్లో మహబూబ్ నగర్ అభివృద్ధికి మంత్రి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న మల్లన్న ఆలయ ప్రాంగణం

మొదటి పేజీ తరువాయి..

కనీసం ప్రత్యేక అధికారులు అయిన పట్టించుకొని దేవాలయం ముందు నిలువ ఉన్న మురికి నీరును వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు, అటువైపుగా వెళ్తున్న ప్రజలు, పలు గ్రామాల ప్రజలు అధికారులను ముక్త ఖంఠంతో కోరుతున్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

మొదటి పేజీ తరువాయి..

వాటిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం మొక్కలు సమాజంలో ప్రజలు యువత సామాజిక స్పృహను అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజల అంత మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి బాధ్యతను తీసుకోవాలన్నారు. నీడనిచ్చే చెట్లు నాటిన ప్రతి మొక్కలను సంరక్షించుకోవాలి. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయి అన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో వ్యవసాయ పొలాల్లో, మొక్కలు నాటాలని సూచించారు. చెట్లే భవిష్యత్తుకు నాటాలని అన్నారు. చెట్లు లేకపోతే పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దాని గుర్తించి ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పంచాయితీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 55 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమస్యలను వివరించి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు లు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవి కుమార్, జడ్‌పిసిఈఓ రాఘవేంద్ర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే జిల్లాలోని రోడ్లను అభివృద్ధి చేసుకుందాం

### ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే మహబూబ్ నగర్ జిల్లాలోని రోడ్లను సమిష్టితో అభివృద్ధి చేసుకుందామని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు . సోమవారం జడ్చర్ల నియోజకవర్గంలో 118 కోట్ల (సిఆర్ఎఫ్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బాలానగర్, రాజాపూర్, నవాబుపేట , మిడ్జిల్ మండలాలలో చేపట్టిన డబల్ లైన్ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి, ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణంలో మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడిందనీ, నేటికీ జిల్లాలోని చాలా ప్రాంతాలకు ఉన్న రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. జిల్లాలో రోడ్ల సమస్యపై త్వరలో అధికారులతో రివ్యూ నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో విడతల వారీగా మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని రోడ్లను సమిష్టిగా కృషిచేసి అభివృద్ధి చేసుకుందామని, పార్టీలు పక్కకు పెట్టి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. మహబూబ్ నగర్ లోని సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేకంగా నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.